విజయవాడ వార్త

# డీ సిల్టింగ్ పనులు విస్తృతంగా చేయాలి

## కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** నగరంలో డీ సిల్టింగ్ పనులను పూర్తి స్థాయిలో చేయాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం తన దోమలను నియంత్రించడమే కాకుండా రానున్న వర్షాకాలంలో కూడా నీటి ప్రవాహంలో ఎటువంటి ఆటంకం లేకుండా రోడ్లపైన నీటి నిల్వలు ఉండకుండా ముందస్తు చర్యలు



పర్యటనలో భాగంగా ఆయన బాబు రాజేంద్రప్రసాద్ రోడ్డు,ఒన్‌టౌన్,కెటీ రోడ్డు,పంజా సెంటర్,కెఎల్ రావు ఔట్‌ఫాల్ డ్రైన్,హెచ్‌బి కాలని ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో డీ సిల్టింగ్ పనులు విస్తృతంగా జరుగుతున్నాయని, చిన్న కాలువ దగ్గర నుండి మేజర్ అవుట్‌ఫాల్ డ్రైన్ల వరకు డీసిల్టింగ్ ఒక ప్రణాళికాబద్దంగా జరుగుతున్నా యన్నారు. ఈ పనులు వేసవికాలంలో చేయడం వల్ల ఒకవైపు తీసుకుంటున్నామన్నారు. అనంతరం హెచ్‌బి కాలనీలో ఉన్న అన్న క్యాంటీన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి క్యాంటీన్ నోడల్ ఆఫీసర్లు ఖచ్చితంగా ప్రతి రోజు పర్యవేక్షించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా ప్రతి చిన్న సమస్యను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ రమ్యకీర్తన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.శ్రీనివాస్,డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ లక్ష్మీశ

## ప్రజలతో పాటు భోజనం చేసిన కలెక్టర్

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** విఎంసి స్పెషల్ ఆఫీసర్,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా శనివారం ఉదయం గాంధీజీ మహిళా కళాశాల వద్ద ఉన న్న అన్న క్యాంటీన్‌లో ఆకస్మికంగా తనిఖీని నిర్వహించారు. భోజన కౌంటర్‌లో ఐదు రూపాయలు చెల్లించి క్యూలో నుంచొని,అక్కడ భోజనానికి వచ్చిన ప్రజలతో వారి సమస్యలను అన్నా క్యాంటీన్‌పై వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ తాను కూడా ఆహార నాణ్యత పరిశీలించేందుకు భోజనం చేశారు.అన్న క్యాంటీన్‌లో వసతులు ఎలా ఉన్నాయి?అని అడిగి తెలుసుకున్నారు. ఐదు రూపాయలకి ప్రభుత్వం భోజనం అందించడం



చాలా సంతోషకరమైన విషయమని వారు సగర్వంగా ఎవరి వద్ద చేయి చాచకుండా గడుపుతున్నామన్నారు. దీనికి ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ రమ్యకీర్తన,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయం పరిధిలో సమస్యలు ఉంటే

## తెలపాలి : కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** సచివాలయం పరిధిలో ఏమైనా సమస్యలుంటే తనకు తెలపాలని, ఆ పరిధిలో ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. భావాజీపేఊట లోని 196వ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం సచివాలయం సిబ్బంది విధుల్లో ఉన్నారా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సచివాలయంలో ఉన్న సిబ్బందితో ఆ పరిధిలో విషయాలపై పూర్తి స్థాయిలో సమీక్షించారు. అలాగే సచివాలయం శానిటరీ సెక్రటరీని ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఎవరైనా వ్యాపారం చేస్తున్నారా లేదా? ఆర్వో ప్లాంట్ ఉన్న వారు నీటి పరీక్షల రిపోర్టులను సమర్పించారా? సచివాలయం పరిధిలో గల పారిశుద్ధ్య నిర్వహణ వంటి విషయాలపై సమీక్షించారు. ప్లానింగ్ సెక్రటరీతో ఆ పరిధిలో గల అనధికార కట్టడాలు,ఫ్లెక్సీలు,ఎల్ఆర్ఎస్ పురోగతి వంటి అంశాలపై చర్చించారు. అడ్మిన్ సెక్రటరీతో పన్ను



ఉన్న సమస్యలన్నీ సమీక్షించారు. ఎమినిటీ సెక్రటరీని ప్రతి రోజు త్రాగునీటి పరీక్షలు నిర్వహిస్తున్నారా?లేదా త్రాగునీటి సమస్యలు ఏమైన ఉన్నాయా? ఆ పరిధిలో పాట్ హోల్స్ ఎన్ని ఉన్నాయి? అండర్ గ్రౌండ్ డ్రైనేజి సమస్యలు ఏమైనా తలెత్తుతున్నాయా వంటి వసూళ్ళు సమీక్షించారు. ఏఎన్ఎంలు, ఈడీపీఎస్,వెల్ఫేర్ విఆర్వో మహిళా పోలీస్ వారితో సచివాలయం పరిధిలో గల సమస్యలను ఏమైన ఉంటే తనకు తెలపాలన్నారు. ఈ సమావేశంలో జోనల్ కమీషనర్ కె.ప్రభుదాస్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ మనోజ అన్నక్యాంటీన్ ఆకస్మిక తనిఖీ

**తిరువూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** మున్సిపల్ కమిషనర్ కె.మనోజ శనివారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి అక్కడ అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా రుచి చూసి, అక్కడున్న వారితో ఆహార నాణ్యత నిర్వహణ విధానాలను పరిశుభ్రతను అడిగి తెలుసుకున్నారు.



# సాయుధ రిజర్వ్ పోలీసు కార్యాలయంలో శ్రీరామనవమి వేడుకలు

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సిపి రాజశేఖర బాబు

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 4,ప్రభాతవార్త** శ్రీరామనవమి సందర్భంగా సాయుధ రిజర్వ్ పోలీస్ రామాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సిపి రాజశేఖరబాబు పాల్గొని అన్న పూజల అనంతరం ఈ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నగర పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు స్వయంగా భక్తులను అన్న ప్రసాదాలను వడ్డించి



ప్రసాదాన్ని వడ్డించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మార్చి 27న ఎన్టీఆర్ జిల్లా విజయవాడ,బందర్ రోడ్‌లో పోలీస్ క్వార్టర్స్ లో ఉన్న సాయుధ రిజర్వ్ పోలీస్ రామాలయం నందు సీతారాముల ఉత్సవ విగ్రహమూర్తులకు వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ నేపథ్యంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన విశేష కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డిసిపిలు కృష్ణకాంత్‌పటేల్,షిరీన్ బేగం, కె.తిరుమలేశ్వరర రెడ్డి,కెజివి సరిత,బి.లక్ష్మీ నారాయణ,కృష్ణ ప్రసన్న,ఎబిటిఎస్ ఉదయరాణి,ఎస్.సూర్యచంద్రరావు,ఏడిసిపిలు,ఏసిపిలు,సిఐలు,పోలీస్ కమీషరేట్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బంది,పోలీస్ రామాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాత దుస్తులతో సంచులు..పర్యావరణానికి మేలు..

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా శనివారం ఉదయం ఒన్‌టౌన్ లోని మహాత్మాగాంధీ పాఠశాలలో వినియోగించిన పాత దుస్థులతో బ్యాగుల తయారీ పోటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాత దుస్థులను తమ చేతులతో బ్యాగ్ కుట్టి తీసుకొచ్చిన వారితో మాట్లాడారు. ఈ బ్యాగ్ దేనితో కుట్టారు?అని అడిగితే,వారు పాత దుస్థులతో కుట్టామని సమాధానం ఇచ్చారు. పాత దుస్థులను మనం ఎందుకు వాడాలి? అని అడగ్గా ఏదైనా వస్తువును తిరిగి వాడటం,వ్యర్థాలను తగ్గించడం అవుతుందని వారు సమాధానమిచ్చారు. పాత గుడ్డలనే ఎందుకు వాడాలి,ప్లాస్టిక్‌ని వినియోగించొచ్చుగా? అని అడిగితే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ హానికరం అందుకే పర్యావరణహితమైన వస్తువులనే వాడాలని విద్యార్థులు జిల్లా కలెక్టర్‌కు చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ పాత దుస్థులతో అందమైన బ్యాగులుగా కుట్టి తీసుకొచ్చిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. వారి సృజనాత్మకతను మెచ్చుకున్నారు. ఇలాగే ప్రతి ఒక్కరు వారు కుట్టి తీసుకువచ్చిన గుడ్డ సంచులను వాడాలని వారి తల్లిదండ్రులకి ఆ సంచులనే మార్కెట్‌కి తీసుకెళ్ళి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. తాజాగా వచ్చిన అధ్యయనం ప్రకారం సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడటం వలన తల్లి



పాలలో కూడా మైక్రో ప్లాస్టిక్ అవశేషాలు కనిపిస్తున్నాయని,ప్లాస్టిక్ భూమిలో కరగనందున అది మన పర్యావరణంలో హానికరమైన పదార్థంగా మారుతోందని అందుకే పర్యావరణహితమైన వస్తువులనే వాడాలని, కేవలం వాతావరణానికి,భూమికి హాని కలుగుతున్నందుకే వారు,మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవడానికైనా ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలన్నారు. వేడి వేడి ఆహారం,ప్లాస్టిక్‌లో వేయం వలన హానికారక రసాయనాలు అందులో ఉత్పన్నమవుతాయని,ఆ ఆహారాన్ని

### విద్యార్థుల్లో సృజనాత్మకతకు కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ అభినందనలు తెలిపిన వైనం

మనం తినడం వలనే అది కాన్సర్‌కు దారితీస్తుందన్నారు. ఏపిజె అబ్దుల్ కలాం ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్త అన్నారని, వారిలో ఉన్న సృజనాత్మకతను విస్తృతంగా వాడి ప్రజలకు అవగాహన కల్పించే విషయంలో ప్రధాన పాత్ర పోషించాలన్నారు. ఈ వేసవి సెలవుల్లో పాత గుడ్డలతో ఎక్కువ సంఖ్యలో బ్యాగులను తయారుచేయాలన్నారు. ఎవరైతే ఎక్కువ బ్యాగులు చేస్తారో వారికి ప్రత్యేక అవార్డు ఇస్తామని,వారి తల్లిదండ్రులను సన్మానిస్తామని తెలిపారు. అలా విద్యార్థులు కుట్టిన గుడ్డ సంచులను రైతుబజార్లలో ప్రజలకు ఉచితంగా ఇచ్చి,వారికి అవగాహన కల్పించి కేవలం గుడ్డ సంచులను వాడేటట్లు సమాజంలో ఒక మార్పు తీసుకొద్దామని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన ఆఫీసర్ చంద్రకళ,నగరపాలక సంస్థ జోనల్ కమీషనర్ రమ్యకీర్తన,డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సాంబశివరావు,విఎంసి అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బి.అన్నపూర్ణ,గాంధీజీ మున్సిపల్ స్కూల్ హెడ్ మాస్టర్ మల్లిఖార్జున్‌రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం ఫైల్ పెండింగ్‌లో ఉంటే క్రమశిక్షణా చర్యలు : డిప్యూటీ డైరెక్టర్ రంగరాజు

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం ఫైలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ రంరాజు పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం,నూతన భవనం లోని మీటింగ్ హాలులో ల్యాండ్ రెగ్యుల రైజేషన్ స్కీం,టిడిఆర్ బాండ్స్, బిల్డింగ్ ప్లాన్‌లపై డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్ అథ్వర్యంలో ఓపెన్ ఫోరంను నిర్వహించారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం పొడిగించిన గడువు ఏప్రిల్ 23తో ముగియనున్నందున సిబ్బంది ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీంలో గల ఫైళ్ళను త్వరితగతిన పూర్తి చేయాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఫైలు ఎవరి వద్ద ఉంటుందో వారిపై క్రమశిక్షణా చర్యలు తప్పవన్నారు. ఓపెన్ ఫారంలో పాల్గొన్న ప్రజలలో ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీంలో స్పాట్ పేమెంట్ చేయగా వారి ప్రొసీడింగ్స్‌ను వెంటనే జారీ చేశారు. టిడిఆర్ బాండ్స్,బిల్డింగ్ ప్లాన్స్‌పై ప్రజల సందేహాలను తీర్చారు.

# స్వయం సహాయక సంఘాలకు మార్కెటింగ్ సహకారం

## ఎల్ఇపిఎల్ సంస్థ చేయూత : ఎన్టీఆర్, కృష్ణా కలెక్టర్ల ప్రశంస

విజయవాడ తూర్పు, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త) : ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలలో స్వయం సహాయక సంఘాలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు విక్రయ సహకారం (మార్కెటింగ్ సదుపాయం) కల్పించేందుకు ఎల్ఇపిఎల్ సంస్థ ముందుకు వచ్చింది. విజయవాడ మహాత్మాగాంధీ రోడ్డులోని ఎల్ఇపిఎల్ సెంట్రో షాపింగ్ మాల్‌లో పలువురు మహిళలు తమ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు ఆ సంస్థ ప్రతినిధులు ముందుకు ఉంటుందన్నారు. ఆధునిక మార్కెటింగ్ పద్ధతులు, ప్యాకేజింగ్, బ్రాండింగ్ వంటి అంశాలపై కూడా వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తున్,ట్లు తెలిపారు.

సామాజిక బాధ్యతగా ఎల్ఈపీఎల్ సంస్థ ముందుకొచ్చి ఈ కార్యక్రమానికి మద్దతు అందించడం విశేషమన్నారు. రైజ్ కేంద్రం ద్వారా ఇప్పటికే వివిధ శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నామని, ఇప్పుడు మార్కెటింగ్ పరంగా చేయూతనిస్తున్నట్లు




వచ్చారు. ఈ షాపింగ్ సముదాయంలో అయిదుగురు మహిళా పారిశ్రామికవేత్తలకు కేటాయించిన స్టాళ్ళను ఎన్టీఆర్, కృష్ణా కలెక్టర్లు ముఖ్య అతిథులుగా హాజరై శనివారం ప్రారంభించారు. స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పొందుతున్న మహిళలకు మార్కెటింగ్ రంగంలో కొత్త అవకాశాలు కల్పించే దిశగా ఎన్టీఆర్ కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ చొరవతో ఎల్ఇపిఎల్ సంస్థ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్థానికంగా తయారు చేస్తున్న హస్తకళా ఉత్పత్తులు, ఇతర స్వయం ఉపాధి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అందించేందుకు షాపింగ్ మాల్స్‌లో ప్రత్యేక స్థలాలను కేటాయించడం ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించనున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్లు తెలిపారు, కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేరవేసుకునే అవకాశం పొందుతారని, మధ్యవర్తుల అవసరం తగ్గి వారికి అధిక ఆదాయం లభించే అవకాశం వివరించారు.

**మహిళలకు సుస్థిర ఆదాయం: డీకే బాలాజీ**

కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ మహిళా పారిశ్రామికవేత్తలకు మార్కెట్ లింకేజీలు కల్పించడం ద్వారా స్థిరమైన ఆదాయం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి సామాజిక బాధ్యతగా తోడయ్యే ఇలాంటి చేయూతతో మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక కుటుంబంఒక పారిశ్రామికవేత్త నినాదంతో ముందుకెళ్తోందని.. ఈ లక్ష్యాల సాధనలో సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాల్సి న అవసరముందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఎల్ఈపీఎల్ సీఈవో కె.కృష్ణకుమార్, ఎన్టీఆర్ జిల్లా డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, కృష్ణా డీఆర్‌డీఏ పీడీ వై.హరిహరనాథ్, యూసీడీ పీవో ఎం.విజయలక్ష్మి, డీఆర్‌డీఏ, మెప్మా తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లా కలెక్టర్‌గా రెండేళ్ళు పూర్తి చేసుకున్న డి.కె.బాలాజి

## సైకిల్ పై విధులకు హాజరు

**మచిలీపట్నం, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త) :** కృష్ణాజిల్లా కలెక్టర్‌గా డి.కె.బాలాజి బాధ్యతలు చేపట్టి విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డి.కె.బాలాజి శనివారం సైకిల్ పై తన కార్యాలయానికి చేరుకుని విధులకు హాజరయ్యారు. శబ్ద కాలుష్యం,వాయు జిల్లాలో ప్రజా సేవ, పరిపాలనా పారదర్శకత, అభివృద్ధి కార్యక్రమాల అమలులో జిల్లా కలెక్టర్ చూపుతున్న అంకితభావం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా పరిపాలనలో సమర్థవంత మైన నాయకత్వం కారణంగా



కాలుష్యం నివారణలో భాగంగా ప్రతి శనివారం ఉద్యోగులందరూ నడక లేదా సైకిల్ పై రావాలని కలెక్టర్ డి.కే.బాలాజీ పిలుపునిచ్చారు. కాగా, కృష్ణాజిల్లా కలెక్టర్‌గా రెండేళ్ళు పూర్తి చేసుకున్న డి.కె.బాలాజీని కలెక్టరేట్ ఉద్యోగులు కలిసి అభినందనలు తెలియజేశారు. శనివారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఉద్యోగులు కేక్ కట్ చేసి, కలెక్టర్‌ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం, ప్రభుత్వ పథకాల అమలులో కట్టుదిట్టమైన పర్యవేక్షణతో జిల్లా అభివృద్ధికి జిల్లా కలెక్టర్ విశేషంగా కృషి చేస్తున్నారని ఉద్యోగులు ఈ సందర్భంగా అభినందించారు. విశేషమైన జిల్లా అభివృద్ధి సాధ్యమైందని కొనియాడారు. కార్యక్రమంలో డిఆర్ఓ కే.చంద్రశేఖరరావు, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, బందరు ఆర్డీవో కే సాంబశివరావు, కలెక్టరేట్ ఏవో రాధిక, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ పూర్తి చేసుకున్న సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్

2023 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన ఫర్హీన్ జాహిద్ ఒక సంవత్సరం పాటు శిక్షణ నిమిత్తం కృష్ణాజిల్లా కు వచ్చి ఏడాది పాటు శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శనివారం కలెక్టర్ చాంబర్ నందు శాలువాతో సత్కరించారు.

# భార్య కాపురానికి రాలేదని గడ్డి మందు తాగి యువకుని ఆత్మహత్య


**ఎ కొండూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం కేశాతండాకు చెందిన భరోతు రవికుమార్ (36) అనే గిరిజన యువకుడు తన భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపానికి గురై శుక్రవారం గడ్డి మందు తాగి ఆపస్మారక స్థితిలో ఉండగా బంధువులు వెంటనే విజయవాడ ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రవికుమార్ శనివారం ఉదయం మృతిచెందాడని ఎస్సై గంధం మహాలక్ష్ముడు తెలిపారు. శవాన్ని పంచనామా అనంతరం విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్ట నిర్వహించి శవాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడు రవికుమార్ తండి సుక్కో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు మృతుడికి భార్య ఒక పాప ఉన్నారని ఎస్సై గంధం మహాలక్ష్ముడు తెలిపారు.



# జనసేన పార్టీ ఆదేశిస్తే సర్పంచ్‌గా పోటీచేస్తా

## కంభంపాటి శివశంకర ప్రసాద్

**ఎ కొండూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** త్వరలో స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ జనసేన పార్టీ ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిగా పార్టీ ఆదేశిస్తే పోటీ చేస్తానని కంభంపాటి శివశంకర ప్రసాద్ శనివారం ప్రభాతవార్తకు తెలిపారు. చీమలపాడు గ్రామ పంచాయతీ అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్స్‌తో అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల సమన్వయంతో రాజకీయాలకతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని శివశంకర ప్రసాద్ తెలిపారు.



# అప్పుల బాధలతో వ్యక్తి ఆత్మహత్య

**కంచికచర్ల ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** కంచికచర్ల మండలం కంచికచర్ల గ్రామానికి చెందిన కొంపు గురవయ్య , కుమ్మరి వృత్తికి చెందిన వ్యక్తి, తాను పని చేయలేక మరియు అప్పుల బాధతో ది.31.03.2026 వ తేదీన థమ్స్ అప్‌లో ఎలుకల మందు కలుపుకొని తాగి చికిత్స పొందుతూ ది.03.04.2026 రాత్రి సుమారు 10.00 గంటల సమయంలో చికిత్స పొందుతూ విజయవాడ జిజిహెచ్ నందు చనిపోయారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లాలు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# సీగ్రమ్ డ్రింకింగ్ వాటర్ కొత్త లివ్ ఇట్ లార్జ్ కాంపైన్

**విజయవాడ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** తమ డ్రింకింగ్ వాటర్ తమ కొత్త బ్రాండ్ కాంపైన్ లివ్ ఇట్ లార్జ్ ప్రారంభోత్సవం గురించి సీగ్రామ్ రాయల్ స్టాగ్ ప్యాకేజ్డ్ ప్రతినిధులు ప్రకటించారు. రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, బాద్షా, సిద్ధార్థ మల్హోత్ర, నాగ చైతన్య, పాయల్ ధరేలు విజయానికి దారితీసే మార్గాలను పునర్నిర్వచించడానికి కృషి చేసే నేటి తరం జనరేషన్ లార్జ్ నిర్భయమైన, వ్యక్తీకరించే ధోరణిని సజీవంగా చూపించారన్నారు.

